# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 11-08-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **రాష్ట్రంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు సమీక్ష నిర్వహిస్తున్నారు.**
2. **రాష్ట్రానికి వర్ష సూచన హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వి.అనిత సూచించారు.**
3. **ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని సదుపాయాలను కల్పిస్తూ బలోపేతం చేస్తున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు.**
4. **రాష్ట్రంలోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు.**
5. **రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.**

=========================

రాష్ట్రంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు సమీక్ష నిర్వహిస్తున్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశంలో పరిశ్రమల స్థాపనకు మౌలిక సదుపాయాల కల్పన, ప్రోత్సహకాలపై సంబంధిత అధికారులతో చర్చిస్తున్నారు. రియల్ టైం గవర్నెన్స్-ఆర్టీజీఎస్ పైన ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తారని అధికారులు తెలిపారు. అనంతరం ఈ రోజు సాయంత్రం విజయవాడలో నిర్వహించే హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.

-------------------------

రాష్ట్రానికి వర్ష సూచన హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వి.అనిత సూచించారు. రాష్ట్రంలో వర్షాల ముందస్తు పరిస్థితులపై జిల్లాల కలెక్టర్లు, విపత్తు నిర్వహణ శాఖ అధికారులతో అమరావతి నుంచి మంత్రి ఈ రోజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముంపు ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

-------------------------

ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని సదుపాయాలను కల్పిస్తూ అభివృద్ధి చేస్తున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా తూర్పునాయుడుపాలెంలోని లబ్దిదారులకు

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన ఈ రోజు పంపిణీ చేశారు. అనంతరం ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. త్వరలోనే ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటలైజేన్ చేయనున్నామని మంత్రి పేర్కొంటూ,

వాయిస్ ..21 సెకెన్లు

-----------------------------

తెలుగు చలన చిత్ర పరిశ్రమ కార్మికుల సమస్యలపై చర్చించేందుకు సినీ ప్రముఖులు రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌తో ఈరోజు సమావేశమైయ్యారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశంలో నిర్మాత దిల్ రాజు ఆధ్వర్యంలో 14 మంది సభ్యుల బృందం చిత్ర పరిశ్రమ కార్మికుల వేతనం పెంపు సహా పలు అంశాలపై చర్చిస్తున్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్ తో సమావేశమైయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

-----------------------------

ప్రజలకు హామీలను అమలు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలనను అందిస్తోందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో వైద్యసహాయం కింద మంజూరైన 22 లక్షల 39 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 34 మంది లబ్దిదారులకు మంత్రి ఈరోజు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,

వాయిస్... 32 సెకెన్లు

-----------------------------

రాష్ట్రంలోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. నెల్లూరులోని వివిధ నగరపాలక సంస్థ పాఠశాలలను అధికారులతో కలసి ఆయన ఈరోజు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, రాష్ట్రంలో 14 లక్షల మంది పేద విద్యార్థులు ఉన్నట్లు గుర్తించామని, వీరందరికీ ఉన్నత విద్యను అందిస్తామని చెప్పారు. నెల్లూరు నగర పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తిస్థాయిలో ఆధునికీకరిస్తామని మంత్రి తెలిపారు.

-----------------------------

వైయస్సార్ కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జిల్లాపరిషత్ – జడ్పిటిసి స్థానాలకు రేపు ఉప ఎన్నికలు జరగనున్నాయని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. కడపలో నిన్న ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, ఉప ఎన్నికల జరిగే పులివెందుల మండలంలో 15 పోలింగ్ కేంద్రాలు, ఒంటిమిట్టలో 30 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలియజేస్తూ,

వాయిస్..34 సెకన్లు

-----------------------------

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ నెల 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈరోజు ఉదయం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు పాల్గొన్నారు.

నెల్లూరులో జరిగిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ పాల్గొని, మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు.

అనంతపురం, కర్నూలు జిల్లాల్లో నిర్వహించిన బైక్ ర్యాలీలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా పాల్గొని, మాట్లాడుతూ...

..వాయిస్.. 29 సెకన్లు

-----------------------------

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ రోజు లాభాలలో కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి సెన్సెక్స్ 356 పాయింట్ల లాభంతో 80 వేల 228 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 118 పాయింట్ల లాభంతో 24 వేల 481 వద్ద ట్రేడవుతోంది.

-----------------------------

ఉత్తర ఆంధ్రా, కర్ణాటక, దాని పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 4.5 కిలో మీటర్ల మధ్య ఎత్తులో విస్తరించి ఉందని అమరావతిలోని వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారి ఎల్. నారాయణ తెలియజేస్తూ....

వాయిస్...31 సెకన్లు

=====================